


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

శుక్రవారం 14 మార్చి 2025

## మార్చి 19లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో
# సమావేశాలను పూర్తి చేయాలి
### : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మార్చి 19లోపు ఓటరు జాబితా సవరణ, ఇతర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలను పూర్తి చేయాలని లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.గురువారం, హైదరాబాద్ కార్యాలయం నుంచి లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిలి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య మాధ్యమం) ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలోని కలెక్టర్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీఓ రమాదేవి,లి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

మిగతా 8లో

## హెూలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి



- ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు.
- లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి
- హెూలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేసిన

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్**

మిగతా 4లో

## జువైనల్ జస్టిస్ చట్టం మరియు పోక్సో చట్టలపైనా శిక్షణ
### : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి . భవాని చంద్ర

- బాలలను కార్మికులుగా మార్చరాదు
- నేటి బాలలే రేపటి పౌరులని
- సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే వాళ్లు పిల్లలు.







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో జువైనల్ జస్టిస్ చట్టం మరియు పోక్సో చట్టలపైనా శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర తేలిపారు.ఈ కార్యక్రమము లో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర మాట్లాడుతూ బాలలను హింసించరాదని వారి హక్కులను కాపాడాలని వారిని కార్మికులు మార్చిరాదని తెలిపారు మరియు నేటి బాలలే రేపటి పౌరులని , ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే వాళ్ళు పిల్లలని వారి సంక్షేమం కొరకు మనం అందరం కృషి చేయాలనీ వారి హక్కులను కాపాడానికి మా న్యాయ వ్యవస్థ తరపున మా పూర్తి సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలుపనైనది.

మిగతా 8లో

## శ్రద్ధగా చదువుకుంటే
### ఉజ్వల భవిష్యత్తు
### : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మిగతా 5లో

# దిగ్విజయవంతంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని స్థానిక పారుపల్లి వీధిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 55 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం రాత్రి స్వామి వారికి సంగీత విభావరితో ఏకాంత సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా ఆలయ, శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి కమిటీ సభ్యులు మాట్లాడుతూ సమితి ఆధ్వర్యంలో ఆలయంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఆలయ 55 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు బుధవారం రాత్రి స్వామి వారికి ప్రముఖ గాయకులు విపంచి శశిధర శర్మ బృందంచే సంగీత విభావరి నిర్వహించి స్వామి వారి భక్తి పాటలతో,భజనలతో కనుల విందుగా స్వామి వారికి ఏకాంత సేవా నిర్వహించామన్నారు. భక్తులందరికీ ఆశీర్వచనంతో పాటు స్వామి వారికి నైవేద్యంగా సమర్పించిన తీర్థ,ఫలాలను పంపిణీ చేశామన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు ప్రత్యక్షంగా,పరోక్షంగా,ఆర్థికంగా సహకరించిన వారికి,సేవల్లో పాల్గొన్న వారికి,పూజా కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించిన అర్చకులకు,వైదిక నిర్వాహకులకు,సమితి గౌరవ సభ్యులతో పాటు భక్తులు,ఆలయ మహిళా గోష్ఠి వారు,ఆలయ నిత్య పారాయణం సభ్యులు,ఆలయ,సేవా సమితి సభ్యులు,అర్చకులు,వైదిక నిర్వహణ జట్టు తదితరులు పాల్గొన్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంతరాలను అధిగమించే ఆనందాల హెూలీ

## అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ అస్తిత్వం, హెూళి పండుగను పురస్కరించుకుని గురువారం రోజున రుస్తుం ఆర్ట్ గ్యాలరీ సిద్దిపేట లో "అంతరంగుల ఆనందాల హెూళి" చిత్రాలను ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "హెూళీ హెూళీలరంగా హెూళీ చెమ్మకేళిల హెూళి" "రింగు రింగు పిల్లా రూపులదండా, దండగాదురా దామం "మొగ్గా" గోగులుపుచే గోగులుగాచే ఓలచ్చగుమ్మడి గోగిపువ్వుతెచ్చి రంగుచేసిపూస్తా ఓలచ్చగుమ్మడి" జనపదాలు చిన్నప్పుడు సంతోషాన్ని సంస్కృతి పునరుత్తేజం కల్గించేవన్నారు. తెలంగాణ పండుగలకు సీఎం పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్నారని తెలిపారు. హెూలీ జనచైతన్యాన్ని ఆట పాటలద్వారా సంస్కృతిని జాగృత పరుస్తాయని సహజీవనాన్ని పెంపొందించి శోభాయమానంగా తీర్చిదిద్దుతాయన్నారు. అంతరాలను అధిగమించే అంతరంగుల భాహ్యాపండుగ రంగుల హెూళి, సహజీవన సౌందర్యానికి ప్రతీక అని, ప్రేమానురాగాలు సమత మమత ఆప్యాయతలు పెంపొందించి సుఖసంతోషాలతో ప్రపంచ నలుమూలల్లో ఐక్యతను చాటుతాయని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాంక్షిస్తూ అందరికి హెూళీ కలర్ఫుల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటపాటల బతుకమ్మ బోనాలు కోలాటం, అసైదూల ఆత్మీయతలే తెలంగాణ శ్రమజీవన పండుగలు. ప్రభుత్వం ఆరోగ్య దృష్ట్యా గుంపులు గుంపులుగా కెమికల్ రంగులు వాడకుండ వాడవాడలా, ప్రకృతి రంగులతో ప్రతి ఒక్కరు ఇంట్లో హెూళి అనందాలను పంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏ. ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం,నైరూప్య చిత్రకారుడు నహీం రుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్, రూబీనారుస్తుం, మహ్మద్ సాధిక్, ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ పండగను ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జరుపుకోవాలి డిఎస్పి రామ్మోహన్ రెడ్డి



జహీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రజలు హెూలీ పండుగను ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకోవాలని జహీరాబాద్ డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో సీఐ శివలింగం పట్టణ ఎస్సై కాశీనాథ్ పాల్గొని ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నాడు హెూలీ పండుగ రావడం వల్ల అదే విధంగా అదే రోజు ముస్లింల పవిత్ర దినమైన రంజాన్ మాసంలో వచ్చే శుక్రవారం ప్రార్థనలకు విగతం కలవకుండా ప్రజలు సమయమనం పాటించి హెూలీ పండుగను రంజాన్ ప్రార్థనలకు విగతం కలగకుండా ఇరు వర్గాల ప్రజలు అన్నదమ్ముల వలె పరమత సహనం పాటించి రంజాన్ ప్రార్ధనను, హెూలీ పండుగను జరుపుకోవాలని సూచించారు వాహనాలపై గుంపులు గుంపులుగా వెళుతూ కేకులు అరుపులు చేయకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సహజ సిద్ధమైన రంగులను తీసుకోవాలని సూచించారు. వాహనాలపై వెళ్లే వారిపై రంగులు చల్లరాదని ఆయన వివరించారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడపరాదని, బైకులపై ముగ్గురు వ్యక్తులు వెళ్లరాదని వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్ర లకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు చెరువుల్లో లోతట్టు ప్రాంతాలలో స్నానాలు ఆచరించే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. హెూలీ ఆడడానికి వెళ్లే పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలకు తగు జాగ్రత్తలు సూచనలు చేయాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు. వివిధ పార్టీల నాయకులు, సంఘ సేవకులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రావూస్ స్కూల్ ను తక్షణమే సీజ్ చేయాలి

## వివిధ విద్యార్థి సంఘాల డిమాండ్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో బురుజు వద్ద ఉన్న రావూస్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని తక్షణమే ఈ స్కూల్ ను సీజ్ చేయాలని గురువారం రోజున డీఈవో కార్యాలయంలో పీడీఎస్.యు, ఎస్ఎఫ్ఐ, డిఎస్.యు, డిబిఎఫ్ సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి రావూస్ స్కూల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు .తక్షణమే ఇట్టి స్కూల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రిన్సిపల్ లేకుండా స్కూల్ నడుపుతారో ,విద్యాశాఖ అధికారులు ఏ విధంగా చూస్తూ ఊరుకుంటారో సమాధానం చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్.యు జిల్లా కన్వీనర్ కాసర్ల యాదగిరి, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధునాతన సాంకేతికతను అంది పుచ్చుకోవాలి




పటాన్ చేరు మేజర్ న్యూస్ : గీతం ఆదిత్య ఉపన్యాసంలో సూచించిన ఆస్ట్రియాలోని ఏపీఎస్ గ్లోబల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్ పాల్గొన్నారు. అభివృద్ధి చెందుతున్న ఆధునాతన సాంకేతికతలను వర్ధమాన ఇంజనీర్లు అందిపుచ్చుకోవాలని ఆస్ట్రియాలోని ఏటి అండ్ ఎస్ ఏజీ లో అప్లికేషన్ ఇంజనీరింగ్ గ్లోబల్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్ సూచించారు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని ఈఈసి– ఈ విభాగం ఆధ్వర్యంలో ఆదినాతన సెమీ కండక్టర్ ప్యాకేజింగ్ టెక్నిక్స్ పై గురువారం ఆయన ఆదిత్య ఉపన్యాసం చేశారు, 2డీ ,3డీ అభివృద్ధి చెందుతున్న ఫోర్ డి ప్యాకేజింగ్తో సహా సెమీ కండక్టర్ ప్యాకేజింగ్ టెక్నాలజీలలో తాజా పురోహితుల గురించి డాక్టర్ మొక్కపాటి విలువైన సమాచారాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డాక్టర్ మొక్కపాటి ఆదినాతన ప్యాకేజింగ్ ఐసి సబ్ స్టేట్లో ఆవిష్కరణలపై చర్చించారు, సెమీ కండక్టర్ టెక్నాలజీలోని ప్రధాన ధరనులపై కూడా ఆయన ప్రసంగించారు, కీలకమైన సాంకేతిక అంశాలు సెమీ కండక్టర్ తయారు చేసే ప్రముఖ ప్రముఖులు సెమీ కండక్టర్ వేల్యూ చైన్ పై కృతిమ మేధస్సు ప్రభావం పెరగడానికి ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో గీతం అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్: సర్. నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలుగా పిట్ల మానస్విని,ఊడెపు రితన్య,ఉపాధ్యాయులుగా యశస్విని,అక్షిత, తేజ శ్రీ, అలేఖ్య, అను శ్రీ ,లాస్య ,భవ్య శ్రీ ,నవదీక్షిత్ నిశాంతు,లు బాధ్యతలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్యటించిన విద్యుత్ అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని జంగంపేట, దాది గూడెం గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు పర్యటించి క్షేత్రస్థాయిలోని సమస్యలను రైతులని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడిఈ దుర్గాప్రసాద్ పొలం వద్దకు వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రబీ సీజన్లో రైతులకు ఎదురయ్యే సమస్యలను అధికారులకు వివరించాలని సూచించారు. ట్రాన్స్ఫార్మర్ పనితీరు విద్యుత్ సరఫరా తదితర లోపాలు తలెత్తితే సిబ్బందికి సూచించాలని లేదా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సిబ్బంది సమస్యలను పట్టించుకోకపోతే తగువిధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా కల్పించారు. వినియోదారులకు స్నేహపూర్వకమైన సేవలను అందించేందుకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో జిన్నారం ఏఈ వెంకటేశ్వర్లు, రైతులు గోవర్ధన్ రెడ్డి, కొరివి కుమార్, యాదగిరి, నరసింహ విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా నాలా కబ్జా

- ప్రభుత్వ భూములో నుండి ఎర్రమట్టి తీసుకెళ్లి నాలా మూసివేత
- నాలా పూర్తిగా మూసివేసి పొలం పనులు
- శ్రీరిధి హాబీట్రేడ్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్ డెవలపర్స్ లో అక్రమాలు



కొండాపూర్ మెజర్ న్యూస్: మనసాన్పల్లి గ్రామ రెవిన్యూ శివారులోనీ 194,196 సర్వే నెంబర్ ల్ల లో వున్నా, పెద్ద నా లా ను పూర్తిగా మూసివేసి కబ్జా చేసిన వెంచర్ యజమానులు. రాత్రి సమయంలో మనిదేవునిపల్లి ప్రభుత్వ భూమిలో నుండి ఎర్ర మట్టి తీసుకొచ్చి పెద్ద నా లా, కాలువ ను పూడ్చారు. మండలం లోనీ మన్సాన్పల్లి గ్రామం శివారులోని భూములు రోజురోజుకు అక్రమాలకు అడ్డాగా మారు తున్నాయి.. వివరాల్లోకెళ్తే మనసం వల్లి గ్రామ సర్వేనెంబర్ 196,194, లో హైదరాబాద్ కు చెందిన బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొండాపూర్ రెవెన్యూ ముని దేవునిపల్లి, మనసా నల్లి, లక్ష్మారెడ్డి గూడెం, గ్రామాల రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి శ్రీ రిధి హాబీట్రేడ్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్ డెవలవర్స్ పేరుతో నా లా కన్వర్షన్స్ చేసుకొని పెద్దపెద్ద వాగులను చిన్నగా సుమారు రెండు ఎకరాల పొడవు నాలాను పూర్తిగా మూశారు. తమ వెంచర్ కు అనుకూలంగా నా లా లపై రోడ్లు ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులు కబ్జాకు గురైన నా లా ,కాలువ ను పరిశీలించి ముందు మాదిరిగా యధావిధిగా నీరు వెళ్లేటట్లు చేసి నాలాను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు అన్నారు.

# ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా హోలీ పండుగను జరుపుకోవాలి

- నదులు, వాగులు, చెరువులలో ఈతరాని వారు వెళ్లకూడదు - ఇతరుల అనుమతి లేకుండా రంగులను పుయ్యరాదు
-వాహనం నడిపే క్రమంలో రంగులను వేయకూడదు- తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై జాగ్రత్తలు వహించాలి : ఎస్ ఐ హరీష్ గౌడ్..

దుబ్బాక/అక్బర్ పేట భుంపల్లి సూర్య మేజర్ న్యూస్: నేడు హోలీ పండుగ సందర్భంగా మండల పరిధిలోని వివిధ మండలాలకు చెందిన యువత విద్యార్థులు ప్రజలకు సంబంధించి అక్బర్ పేట-భూంపల్లి ఎస్ ఐ హరీష్ గౌడ్ పలు సూచనలు గురువారం రోజున ఒక్క ప్రకటన లో తెలియజేశారు. మొదటగా మండల పరిషత్ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. యువత విద్యార్థులు మద్యం సేవించి వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు.నదులు వాగులు చెరువులలో ఈత రాని వారు వెళ్లకుండా ఉండడం శ్రేయస్కరమని తెలియజేశారు. వాహనాలు నడిపే వారిపై రంగులు చల్లుతూ ఇబ్బందులు కలిగించకూడదన్నారు. ఇతరుల అనుమతి లేకుండా రంగులను పూయరాదని సూచించారు. మండలములో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. యువత రాష్ డ్రైవింగ్ ట్రిపుల్ రైడింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటివి చేయకుండా తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. సహజసిద్ధమైన రంగులను ఉపయోగించడం శ్రేయస్కరమని తెలియజేశారు.

# వరిలో నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలి



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ప్రస్తుత ఎండ తీవ్రత వల్ల భూగర్భ జల మట్టం పడిపోవడం వల్ల గంట నీటి ఎద్దడిని వరి పంట నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడిందని మండల వ్యవసాయ అధికారి సోమలింగ రెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని రైతు బండారి నాగవ్వ పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు చక్కటి నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తే వరి పంటను రక్షించుకోవచ్చు అన్నారు. సరిపడా మోతాదు వరికి మళ్లల్లో నీటిని ఉంచాలి సాధ్యమైతే కాలువల ద్వారా కాకుండా పైపుల ద్వారా నీటి తడిని అందించడంతో భూమి పగుళ్లు(నెర్రెలు) రాకుండా చూసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

-ఘనంగా స్వపరిపాలన దినోత్సవం
- నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు




చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున స్వయం స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ ఒక్కరోజు విద్యార్థులు కనబరిచిన తీరును ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు వారిని అభినందించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పలు రకాల ప్రశ్నలు అడిగి చక్కగా పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కడవేరుగు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. కిషన్ మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నైతిక విలువలు పెంపందుతాయని అని అన్నారు. అంతేగాక విద్యతోపాటు సమాజంలో ఏ విధంగా జీవించాలన్న విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థిని విద్యార్థులు స్వయంగా తెలుసుకుని వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి పట్టుదలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అన్ని వృత్తులకు ఉపాధ్యాయ వృత్తి తల్లి లాంటిదని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ గా కె. అనూష,హెచ్ ఎమ్ గా డి. కృతిక ఉపాధ్యాయులుగా టి. రిషిక, సి హెచ్ . మేఘన, జిజి. సాత్విక్, బి. హరీష్, ఎస్. సాయి మనోహర్ ,ఎల్ . నిశ్విత్, ఎ. భవిక్ నారాయణ అయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు డిజి .ఐల్ రెడ్డి, ఈ. ఆంజనేయులు, కె.విజయ్ కుమార్, ఆర్ . సంధ్యారాణి ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, కత్తుల అండాలు, గర్నపల్లి ఉపేంద్ర, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాన్షీరాం జయంతి సభకు తరలిరండి

బెజ్జంకి,సూర్యన్యూస్: కరీంనగర్ కలెక్టరేట్ సమీపంలోని రెవెన్యూ గార్డెన్ లో రేపు శనివారం బిఎస్పి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 91వ జయంతి సభను బీఎస్పీ జిల్లా,నియోజకవర్గం,మండల, సెక్టార్,బూత్ కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బిఎస్పి మండల ప్రధానకార్యదర్శి నిషాని సురేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్,సెంట్రల్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రం,ఏపీ.కోఆర్డినేటర్, డిజిపి పూర్ణచంద్రరావు,ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ హాజరవుతారని సురేష్ తెలిపారు.




# ఘనంగా వీడ్కోలు సమావేశం



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల రాంపూర్ నందు సుమారు 12 సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలిగా పని చేసిన కవిత గారి సేవలు మరువలేనివి అని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడానికి ఎంతో కృషి చేశారని మండల విద్యాధికారి యాదగిరి తెలిపారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మారెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల రాంపూర్ కు జిల్లా స్థాయిలో గుర్తింపు రావడానికి కవిత మేడం యొక్క సేవలు కూడా కారణమని కొనియాడారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పరశురాములు గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఏపీసీ చైర్మన్ ఇందిర ఉపాధ్యాయులు గీత, సృజన, అర్జున్, ప్రభాకర్, రేఖ, సవిత, సంజన విద్యార్థుల తల్లిదండ్రులు కలమ్మ, వజ్రమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కవిత మేడం గారి సేవలను కొనియాడారు

# పదోన్నతులు బాధ్యతను పెంచుతాయి




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన బాలగంగాధర తిలక్ గురువారం రోజున పోలీస్ కమీషనర్ అనురాధ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం సిపి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు, ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు

## సిజిఆర్ ట్రస్టు అండ



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బాధిత కుటుంబాలకు సిజిఆర్ ట్రస్టు అండగా నిలిచింది. ఇటీవల గుమ్మడిదల పరిధిలోని తొలి చుక్క నాగరాజు, చిత్తరి మహేష్ అనారోగ్యంతో మృతి చెందారు, గురువారం నాడు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలో మృతి చెందిన కుటుంబాలకు ఎల్లవేళగా అండగా ఉంటానని తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మొగులయ్య, పొన్నాల శ్రీనివాసరెడ్డి, ఆకుల సత్యనారాయణ ,సూర్యనారాయణ ,ఆంజనేయులు, సురేందర్, బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి

● ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి ● మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ● లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి ● హోలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేసిన *పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్*



గజ్వేల్ మేజర్ న్యూస్: ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూలి జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. జిల్లా ప్రజలు సహజ సిద్ధమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్ల చల్లకూడదు, బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదు,యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లల కార్యక్రమాలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటి కార్యక్రమాలను యువత మానుకోవాలని సూచించారు. ముఖ్యమైన ప్రదేశాలలో ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయడం జరుగు ఉందన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ అసెంబ్లీకి హాజరై మాట్లాడాలి

✦ ప్రభుత్వానికి సూచన సలహాలు ఇవ్వాలి ✦ రాష్ట్రన్ని అప్పుల పాలు చేసింది కే సి ఆర్... ✦ గత కే సి ఆర్ ప్రభుత్వంతో నిరుద్యోగ సమస్య... ✦ రెండు పర్యాయాలు ఎంపీగా ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉండి దుబ్బాక అభివృద్ధిలో శూన్యం ✦ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం... ✦ ఇచ్చిన మాట నిలబెట్టు కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ✦ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్: జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్




దుబ్బాక/ అక్బర్ పేట భూంపల్లి సూర్య మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ శాసనసభ బడ్జెట్ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు తెలంగాణ భవన్ లో మీటింగ్ ఏర్పాటు చేసి శాసనసభకు అర్ధగంట ముందు వెళ్లి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ లో పడుకోవడం దారుణమని మండిపడ్డారు. 16 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను క్షీణభిన్నం చేసిన వ్యక్తి కెసిఆర్ అని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రజా పాలన సాగిస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. దమ్ముంటే కేసీఆర్ శాసనసభకు హాజరై ప్రజా ప్రయోజనాల కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పది సంవత్సరాలు ఎంపీగా ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉండి దుబ్బాక అభివృద్ధికి తోడ్పడని వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి మల్లన్న సాగర్ నిర్మించి ఇక్కడ ప్రాంత రైతుల కోసం పిల్ల కాలువలు నిర్మాణం చేయని వ్యక్తి కొత్త ప్రభాకర్ రెడ్డి అని తెలిపారు. సిద్దిపేట సిరిసిల్ల నియోజకవర్గాలకు మల్లన్న సాగర్ నీటిని తీసుకుపోయి పిల్ల కాలువల ద్వారా అక్కడి రైతులకు హరీష్ రావు కేటీఆర్ మేలు చేస్తుంటే వారి ఇంటి దగ్గరికి పోయి చేతులు కట్టుకొని నిలబడిన వ్యక్తి కొత్త ప్రభాకర్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఇక్కడి ప్రాంత అభివృద్ధి గురించి ఆలోచించని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది కొత్త ప్రభాకర్ రెడ్డి అని విమర్శించారు. నియోజకవర్గానికి చుట్టము చూపుగా వచ్చి ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గతంలో అధికారంలో ఉండి దుబ్బాకకు ఏమీ సాధించలేని కొత్త ప్రభాకర్ రెడ్డి ఈరోజు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూతురి సుమలత సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి కూతురి చందు దేవర మైపాల్ యాదవ్ మంచాల మల్లేశం గుప్తా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 30% నిధులను కేటాయించాలి




### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు
### బత్తుల అభిషేక్ భాను అముదాల రంజిత్ రెడ్డి డిమాండ్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయడంలో గత ప్రభుత్వ వైఖరినే ఈ ప్రభుత్వం అవలంబిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల అభిషేక్ భాను ఆముదాల రంజిత్ రెడ్డి అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏడాది విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతుందన్నారు. గడిచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని అభివృద్ధి పరుస్తాం సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన మాటను అధికారంలోకి వచ్చి15 నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు. పెండింగ్స్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వేలాది కోట్ల రూపాయలు ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఒకవైపు కళాశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నారని వారు పేర్కొన్నారు. గురుకులాలు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు అద్దె భవనాలల్లో కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిధులను పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ నియమించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేదని స్వయానా ముఖ్యమంత్రి ఆ బాధ్యత నిర్వర్తిస్తున్నప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. విద్యారంగాన్ని విద్యార్థులను విస్మరించిన గత ప్రభుత్వాలు అధికారాన్ని కోల్పోయాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోనేరు ప్రవీణ్ కుమార్ జిల్లా నాయకులు ముత్యం, సాయికుమార్, హర్షవర్ధన్, నవదీప్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ మార్చి 31 లోపు పూర్తి చేయాలి

### - హౌస్ టాక్సెస్ 100% పన్నులు వసూలు చేయాలి
### - తాగునీటి సమస్య రాకుండా చూడాలి
### : డి పి ఓ సాయి బాబా. డి ఎల్ పి ఓ అనిత



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఎల్ ఆర్ ఎస్. హౌస్ టాక్స్ గురించి జిల్లా పంచాయతీ అధికారులు సాయిబాబా. అనిత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా మాట్లాడుతూ మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ పూర్తి చేయాలని మార్చి 31 లోపు పూర్తి చేస్తే 25% రాయితీ ఉంటుందని తెలిపారు. ఈనెల 25 లోపు అన్ని గ్రామాలలో ఇంటి పన్నులు 100% వసూలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన సహించేది లేదన్నారు. ఉదయం 9 గంటల వరకు విధులకు హాజరుకావాలన్నారు. ఎండాకాలం కావడంతో గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని. పారిశుద్ధ్యం శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలలో ఏ సమస్యలు రాకుండా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్. ఎంపీ ఓ శ్రీనివాస్. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు అయిపోయింది.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానించిన మండల బిజెపి నాయకులు



మునిపల్లి మేజర్ న్యూస్: ఉమ్మడి కరీంనగర్ , ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి విజయం సాధించడంతో గురువారం నాడు మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కర్రీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన గెలుపు కోసం బిజెపి నాయకులు పట్టభద్రులు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో చూపి కాంగ్రెస్, బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంజిరెడ్డిని కలిసిన వారిలో మునిపల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఉపేందర్, మండల బీజేపీ నాయకులు పోచన్నగారి ఆంజనేయులు, నగేష్ యాదవ్, అయ్యప్పస్వామి, నవీన్ కుమార్, నరసింహులు, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు



ఎస్సీ వర్గీకరణలో చట్టబద్ధత వచ్చేంత వరకు గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3 లతోపాటు అన్ని రకాల ఉద్యోగ ప్రకటనలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వడ్లూరి పర్శరాములు ఆధ్వర్యంలో 3వ రోజు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చింతకింది పర్శరాములు,సమన్వయకర్త మంకాల బాలయ్య,మండల ప్రధాన కార్యదర్శి మోదుంపల్లి రాజు,తాడిచెట్టు భూమయ్య,బిగుల్ల మోహన్,తాడూరి చందు,జేరిపోతు బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రద్ధగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

## ✦ కొండాపూర్ మండలంలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్ ✦ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహము, కేజీవిబి,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం విస్తృతంగా పర్యటించారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహమును, కేజీబీవీ బాలికల పాఠశాలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో కంప్యూటర్





ల్యాబ్ ను పరిశీలించారు. అభ్యాస దీపికలో ఉన్న ముఖ్యమైన ప్రశ్నలను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను చేతిరాతతో రాస్తూ చదువుకోవాలని విద్యార్థులకు తెలిపారు. కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో చదువు, యోగా, మెడిటేషన్, కృత్రిమ మేధా (ఏఐ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెంట్ ) పై పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు చక్కగా సమాధానాలు చెప్పడంతో విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిచెన్ షెడ్ ను, స్టోర్ రూమ్ ను, పరిశీలించారు. ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని వసతి గృహ సంక్షేమ అధికారికి కలెక్టర్ సూచించారు. వసతి గృహంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్టు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.. 10వ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడుతున్నదని విద్యార్థులు కష్టపడి చదవాలని విద్యాశాఖ తరఫున అందజేసిన స్టడీ మెటీరియల్ చదవాలని సూచించారు. చదువు కుంటేనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని కిచెన్ షెడ్డును స్టోర్ రూమ్ను డైనింగ్ హాల్ను కలెక్టర్ పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ చలపతి రావు, ఏఈ మాధవ రెడ్డి, కొండాపూర్ ఎంపీడీవో శ్రీనివాస్, కొండాపూర్ తహసిల్దార్ అనిత ఉప తహసిల్దార్ ప్రదీప్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు విద్యకే కేటాయించాలి

## కలెక్టరేట్ ఏఓకు ఏబివిపి నాయకుల వినతి


సిద్దిపేట:మేజర్ న్యూస్: 2025-26 సంవత్సరం ఆర్థిక బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని కోరుతూ గురువారం సిద్ధిపేట జిల్లా కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రెహమాన్ కి వినతిపత్రం అందజేశారు సిద్ధిపేట జిల్లా ఏబివిపి నాయకులు. ఈ సంధర్భంగా ఏబీవీపీ సిద్ధిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని మండిపడ్డారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులే కేటాయించి వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం మంది విద్యార్థులు బలహీన వర్గాలకు చెందిన బీసీ,ఎస్సీ,ఎస్టీలేనని వారందరూ కూడా ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారని కానీ ఈ ప్రభుత్వం సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయి ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్న పరిస్థితులుంటే మరోవైపు విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు



స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయి. ఇప్పుడు బకాయిలను విడుదల చేయకపోతే సెమిస్టర్ పరీక్షలను బహిష్కరిస్తామని అంటున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల యజమానులెందరో ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ ను విడుదల చేసి విద్యారంగంలోని ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘటన మంత్రి లక్ష్మీపతి,నగర ఉపాధ్యక్షులు రాకేష్,సర్దార్ వల్లభాయ్ పటేల్ జోనల్ ఇంచార్జ్ సాయి శంకర్, డిగ్రీ కళాశాల సంయుక్త కార్యదర్శి శ్రవణ్ పాల్గొన్నారు.


# ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను జరుపుకోవాలి :ఎస్ఐ.పరశురాం

**- సహజ సిద్ధమైన రంగులను వాడాలి- యువత రాష్ డ్రైవింగ్ చేయరాదు - పిల్లల కదలికలపై తల్లి దండ్రుల పర్యవేక్షణ అవసరం - మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు - మద్యం సేవించి వాహనం నడపరాదు - వాహనాలు నడిపే వారిపై రంగులు వేయరాదు - ఈత రాని వారు నదులు, చెరువుల్లోకి వెళ్ళరాదు**



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : హోలీ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక ఎస్సై పరశురాం గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. నదులు, వాగులు, చెరువులలోకి ఈతరాని వారు వెళ్లకూడదన్నారు. ఇతరుల అనుమతి లేకుండా రంగులను వేయరాదని అన్నారు. వాహనం నడిపే వారిపై రంగులను వేయరాదన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై జాగ్రత్తలు వహించాలన్నారు. హోలీ పండుగ సందర్భంగా మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. యువత, విద్యార్థులు మద్యం సేవించి వాహనాలను నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. యువత రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటివి చేయకుండా తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. సహజసిద్ధమైన రంగులను ఉపయోగించడం శ్రేయస్కరమని తెలియజేశారు.

# ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా ప్రజలకు ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి. హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

# కళాశాల నిర్మాణం కోసం స్థలాలను పరిశీలించిన : జిల్లా కలెక్టర్.ఏం.మను చౌదరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ పట్టణ పరిధిలో కొత్తగా శాంక్షన్ అయిన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు 10-15 ఎకరాల భూమి కోసం హుస్నాబాద్ పట్టణ పరిధిలో పలు ప్రాంతాలను శాతవాహన యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి గురువారం రోజున క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఉమ్మాపూర్ గ్రామ శివారులోని మహాసముద్రం గండి సమీపంలో గల ప్రభుత్వ స్థలం, జిల్లెలగడ్డలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సిల్ పాఠశాల పక్కన గల ప్రభుత్వ స్థలం, పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గల స్థలాలను పరిశీలించారు. వీటిలో అనువైన స్థలం ఎంపిక చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, తహశీల్దార్ రవీందర్ రెడ్డి, యూనివర్సిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి : సీఐ వెంకటరాజా గౌడ్




రామాయంపేట మేజర్ న్యూస్: హోలీ పండుగను ప్రజలు సురక్షితంగా జరుపుకోవాలని సీఐ వెంకటరాజా గౌడ్ తెలుపారు . హోలీ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పండగను ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించాలని సూచించారు. ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు చల్లితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు సృష్టించడం, మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.

# గంజాయి సాగు వ్యక్తికి ఏడేళ్లు జైలు శిక్ష.. రూ. 50వేల జరిమానా

### నాలుగు కేసుల్లో శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ మధుబాబు - అభినందించిన అధికారులు




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం తంగాడపల్లి గ్రామానికి చెందిన నాగులపల్లి వీరన్న(42) అనే వ్యక్తికి గంజాయి సాగుచేసిన కేసులో గురువారం సంగారెడ్డి జిల్లా అడిషనల్ జిల్లా సెషన్ జడ్జి కే జయంతి నిందితుడికి ఏడు సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానాను విధిస్తూ తీర్పును వెలువరించారు.

2020 సంవత్సరంలో తనగాడ పల్లి గ్రామంలో తన పంట పొలంలో ఇరవై ఒక్క గంజాయి మొక్కలను సాగు చేశారు.ఈ సమాచారం అందుకున్న సంగారెడ్డి స్టేషన్ సీఐ మధుబాబు గంజాయి మొక్కలను తొలగించి, స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

2020 సంవత్సరం నుంచి నడుస్తున్న ఈ కేసులో గురువారం ఈ కేసులో తుది తీర్పును న్యాయమూర్తి వెలువరించారు.గంజాయి సాగు నిందితుడికి శిక్ష పడడంతో నిందితుడు నాగులపల్లి వీరన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సిహెచ్ రాములు జైలుకు తరలించారు. వరుసగా నాలుగు కేసుల్లో శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టినటువంటి జె.మధు బాబు ఎక్సైజ్ సిఐని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమల హసన్ రెడ్డి తో పాటు డిప్యూటీ కమిషనర్లు హరికిషన్, కే ఏ బి శాస్త్రి అభినందించారు.

# వెస్ట్ జోనల్ కమిషనర్ ఉపేందర్రెడ్డి కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్

రామచంద్రపురం మేజర్ న్యూస్: స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎన్నికయిన సందర్భంగా మొదటి సారి గచ్చిబౌలి లో ఉన్న వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రాపురం డివిజన్ లో అభివృద్ధి గురించి ముందు కన్నా ఇంకా ఎక్కువగా సహకరించి,డివిజన్లో ఉన్న ప్రధానసమస్యలు అన్ని తొలగిపొయ్యేవిధంగా నిధులు సమకూర్చాలి అని రామచంద్రాపురం కార్పొరేటర్ బురుగడ్డ పుష్పనగేష్ జెడ్పి గారితో చేర్చించి తెలుపడం జరిగింది.డివిజన్ లో ఉన్న మీట్ మార్కెట్,ఫంక్షన్ హాల్,రాయ-సముద్రం చెరువు అభివృద్ధి గురించి ప్రధానంగా స్టాండింగ్ కమిటీ మీటింగ్ లో చేర్చించి నిధులు మంజూరు అయ్యేవిధంగా చేస్తా అని కార్పొరేటర్ తెలుపడం జరిగింది.



# తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని హోలీ సంబరాలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని ఉదయం పిల్లల విడుతాడు, సాయంత్రం పెద్దల పెడతాడు ఆనవైతిగా తూప్రాన్ పట్టణంలో కొనసాగుతుంది, కాబట్టి శుక్రవారం నిర్వహించవలసిన హోలీ పండుగను గురువారం నిర్వహించారు, అందరూ కలిసిమెలిసిగా ఒకరినొకరు పరుచుకుని పలకరించుకుంటూ పోలీస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు, ఉదయము పిల్లలు రంగులు రంగులు చల్లుకొని, పెద్దలగూడ ఒకరినొకరు కలుసుకొని అలా ఎబలై తీసుకుంటూ పోలీస్ సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, ప్రత్యేక దృష్టి తూప్రాన్ పోలీసులు నిర్వహించి ఎలాంటి అసంఘా ఘటనలు జరగకుండా చూసుకున్నారని గ్రామస్తులు తెలిపారు. తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని ఏడవ అంగన్వాడి సెంటర్ లో ఒకరికి ఒకరు కలర్ కలర్ రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# పండగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి - పట్టణ సిఐ మహేష్ గౌడ్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని ఎంజి గార్డెన్ లో గురువారం నాడు సాయంత్రం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో రాబోయే హోలీ మరియు రంజాన్ పండుగలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని సంగారెడ్డి ఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ వారి సూచనల మేరకు కొండాపూర్, మునిపల్లి, సదాశివపేట పోలీసువారి ఆధ్వర్యంలో మూడు మండలాల అన్ని వర్గాల మత పెద్దలతో నాయకులతో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా అందరు కూడా ఈ రాబోయే రెండు పండుగలు శాంతియుతంగా జరుపుకొనుటలో సహాయ సహకారాలు పోలీస్ వారికి అందివాలని కోరడం జరిగింది. వారి సూచన మేరకు అన్ని వర్గాల మత పెద్దలు సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.




# వట్టిపల్లి పరిసర గ్రామాల ప్రజలకు ఎంతో చక్కగా ఉపయోగపడుతున్న 108 అంబులెన్స్

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : వటిపల్లి మండల కేంద్రంలో గల 108 అంబు లెన్స్ ,వట్పల్లి పరిసర ప్రాం తాల ప్రజలకు 'ఎం తో మేలు కలుగుచున్నది. 13-03-25 నాడు, అల్లాదుర్గ్ నుండి సంగారెడ్డి ప్రభుత్వ హాసు పత్రికి, గర్భిణి స్వప్న, భర్త అంబర్ సింగ్ వెళ్ళుచుంటె, మార్గమధ్యలో పురిటి నొప్పులు రావడంతో, 108 లోనే ప్రసవం జరిగినది. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి నిఖిల్ ఫ్లోట్ మల్లేశం సహకరించినందుకు, స్వప్న కుటుంబ సబ్యులు ధన్యవాదములు తెలిపారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.



# తూప్రాన్ లో మహిళ మెడ నుండి పుస్తెల తాడు చోరి : తూప్రాన్ సిఐ రంగా కృష్ణ

తుప్రాన్ : మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని పెట్రోల్ దగ్గర ఎల్లమ్మ కమాన్ దగ్గర.గుర్తు తెలియని దుండగుడు మహిళా మెడలో నుండి గురువారం ఉదయం సుమారు 4.5 తులాల పుస్తెల తాడు చోరీ చేసిన ఘటన తూప్రాన్ పట్టణంలో జరిగింది. తూప్రాన్ సీఐ రంగ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎల్లమ్మ కమాన్ సమీపంలోని రంగమ్మ అనే వృద్ధురాలి వాకిట్లో ముగ్గులు వేస్తుంది. వాకిట్లో ముగ్గ వేస్తున్న వృద్ధురాలిని గుర్తు తెలియని దుండగుడు కత్తితో బెదిరించి ఆమె మెడలో నుండి 4.5 తులాల పుస్తెల తాడు లాక్కెల్లాడు. బాధితురాలు అరవడంతో పుస్తెల తాడు తెంపుకుని దుండగుడు పరారి అయ్యాడు. పోలీసులు ఘటనా స్థలానికి చెరుకుని విచారణ చేపట్టారు. బాధితురాలి ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రంగ కృష్ణ తెలిపారు.



# నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిది

### బాధితురాలు కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



గజ్వేల్ మేజర్ న్యూస్ : నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని ములుగు మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఇటీవల ములుగు మండలం మామిడ్యాల గ్రామానికి చెందిన జోగు కలమ్మ మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ గజ్వేల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుంది. నిరుపేద కుటుంబం కావడంతో సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకుంది. కాగా టీపీసీసీ అధికార ప్రతినిధి వండారు శ్రీకాంత్ రావు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద కలమ్మకు రూ. 60 వేలు మంజూరయ్యాయి. అయితే గురువారం రోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, మామిడ్యాల సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధితురాలికి అందజేశారు. బాధితురాలు కలమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు రుణపడి ఉంటానని ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే కొమ్మూరికి మాతృవియోగం

మద్దూరు మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తల్లి కొమ్మూరి సత్తెమ్మ (87) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందింది. కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని పలువురు నాయకులు పరామర్శించారు. సత్తెమ్మ అంత్యక్రియలు ఆమె స్వగ్రామం మద్దూరు మండలం నర్సాయిపల్లి గ్రామంలో ముగిశాయి. అంత్యక్రియలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆనకట్టు రైతులకు దారి వదలాలి

### తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి




తూప్రాన్ మేజర్ న్యూస్ : డివిజన్ కేంద్రంలో మనోరహాబాద్ మండలం గ్రామంలో ఆయకట్టు రైతులకు దారి వదలాలి ముప్పిరెడ్డిపల్లి గ్రామం నుంచి మజీద్ పల్లి చెరువు ఆయకట్టు భూములకు వందల ఏళ్లుగా రోడ్డు వదలాలని రైతుల డిమాండ్ చేశారు ఈ మేరకు గురువారం తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డికి వినతిపత్రం అందజేశారు మాదిరిగా 11 మీటర్ల వెడల్పుతో 12 0 మీటర్లు పొడవైన రహదారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పెంటయ్య, శంకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పల్వట్ల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్,

### నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్: వట్పల్లి మండలంలోని పల్వట్ల గ్రామంలో ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు,పల్వట్ల గ్రామంలో గురువారం నాడు ఎన్ఆర్ఈజీఎస్, నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినారు . ఈయొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,వి, వీరారెడ్డి ,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, రాజు,గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నోటికి వచ్చిన పంట ఎండిపాయే

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల కనికరం లేకపాయే - ఎండిపోయిన పంటలను సర్వే చేసి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి : రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి**

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల( నాగపురి) మార్చి 13: చేర్యాల మండలంలోని నాగపురి సుభాష్ గూడెం గ్రామాలలో తెలంగాణ రైతు సంఘం బృందం ఎండిపోయిన వరి చేనులను పరిశీలించారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ రైతులు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి వరి పంటలు వేస్తే నోటికి వచ్చిన వరి పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు అప్పుల పాలైన పరిస్థితి ఉంది దీనంతటికి ప్రభుత్వ ముందస్తు ప్రణాలిక లేకపోవడంతో జరుగుతుందని ముందుగానే దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తపస్ పల్లి రిజర్వాయర్ నింపి ఈ ప్రాంతంలోని చెరువులు కుంటలు నింపితే ఈ పరిస్థితి వచ్చేది కాదని దీనికి ప్రధాన కారణం రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణమని ఆయన అన్నారు కాంగ్రెస్ నాయకులు ప్రగల్భాలు పలకడం మాని తపస్పల్లి రిజర్వాయర్ నింపి ఈ ప్రాంత చెరువులు కుంటలు నింపి రైతుల పొలాలకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు సిద్దిపేట జిల్లాలో ఎండిపోయిన చేన్లను సర్వే చేయించి ఎండిపోయిన చేనుకు ప్రతి ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం రైతులకు చెల్లించి రైతులను



ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ పర్యటనలో మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ తేలు ఇస్తారి రైతు సంఘం మండల అధ్యక్షులు మోకు దేవేందర్ రెడ్డి నాయకులు ఇంద్రము నాగపురి కనకయ్య యాదగిరి ఉప్పలయ్య కనకయ్య దండ్ల రమేష్ గంధాల బాలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సి పాలిటీలకు తొంబై శాతం రాయితీ కల్పించాలి - బిఆర్ఎస్ నా యకుల డిమాండ్

జహీరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను ఒకే విధంగా చూడాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నామ రవి కిరణ్ డిమాండ్ చేశారు. ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను పెనాల్టీపై 90% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని అదేవిధంగా అన్ని మున్సిపాలిటీలో కూడా ఈ రాయితీ వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. గురువారం నాడు టిఆర్ఎస్ నాయకులతో కలిసి జహీరాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో ట్రైనింగ్ కలెక్టర్ మనోజ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. గ్రేటర్ హైదరాబాద్ లోని ప్రజలను ఒక రకంగా రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీ ప్రజలను మరొకకంగా చూడడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని వారు హితోపలికారు. రాష్ట్రంలోని మునిసిపాలిటీలో బీద మధ్య తరగతి కుటుంబీకులై ఎక్కువ ఉంటారని వారికి 90% రాయితీ కల్పించి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం భేద భావాలు లేకుండా ప్రజలందరినీ సమానంగా చూడాలని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పెనాల్టీలో 90 శాతం రాయితీ ఇచ్చిందని ఆ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని వారు తెలిపారు. గత ప్రభుత్వం అన్ని మున్సిపల్ లో ఆస్తి పన్ను పెనాల్టీపై పై 90%



రైతు కల్పించిందని అదే మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మున్సిపాలిటకు రాయితీ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నామ రైతుల తో పాటు టిఆర్ఎస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్యాకూబ్ , ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, ప్రభు యాదవ్, శివప్ప, ఆశం, రాజేష్, సాజిద్ అలీ, నరేందర్ రెడ్డి, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్తార్ విందు లో పాల్గొన్నా మైనార్టీ ముస్లిం సహోదరులు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఏర్పాటు చేసిన ఇస్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ ముస్లిం సహోదరులు రాయికోడ్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఎస్ ఎస్ పటేల్ ఫంక్షన్ హాల్ లో బుధవారం రాత్రి రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ ఇఫ్తార్ విందు ముస్లిం మైనార్టీ సహోదరులకు ఏర్పాటు చేశారు రంజాన్ పండగ ప్రారంభం కావడంతో మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం మైనార్టీ సహోదరులు ఉపవాస దీక్షలు చేస్తున్నారు కాబట్టి వారికి ఇస్తారు విందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు తమకు ఇస్తార్ విందు ఇచ్చిన కేదార్నాథ్ పటేల్ గారికి ముస్లిం మైనార్టీ సోదరులు అభినందనలు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు మండల యూత్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ పటేల్ తో పాటు సుల్తాన్ పటేల్,



మరియు మండల ప్రజా ప్రతినిధులు మరియు మైనార్టీ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లోని మెల్లమాంబ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా మెల్లమాంబ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా తూప్రాన్ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు,

ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ ప్రియాంక రఘుపతి, ఆధ్వర్యంలో మాట్లాడుతూ మా కులదైవమైన విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా జయంతి అర్పించామని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ (మెదక్ జిల్లా అధ్యక్షుడు) ఒకే నాయకుడు 2 పదవులు అనుభవిస్తున్నాడు కానీ కుమ్మరి కులస్తుల్లో ఐక్యత లేకపోవడం వల్ల ఒక వ్యక్తికి రెండు పదవులు ఉండడం ఆచారానికి గురిచేస్తుంది ఉంటుంది కాబట్టి కానీ మెదక్ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ మరియు జిల్లా అధ్యక్షులు కూడా బాలకృష్ణని కొనసాగుతున్నాడు కానీ తూప్రాన్ పట్టణానికి చెందిన నాయకులు ఒకరు ఒక పదవిలో ఉండాలి కానీ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు కూడా బాలకృష్ణని కొనసాగుతున్నారు, ఇప్పటికైనా కుమ్మరి కలస్తులు మెదక్ జిల్లా నుండి పోటీపడి ఒక వ్యక్తికి రెండు పదవులు ఉండొద్దు కాబట్టి మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట, గ్రామాల మండలాల కుమ్మర సంఘ కులస్తులు కలిసి రాబోయే రోజులలో ఎలక్షన్ ఉన్నందున ప్రతి గ్రామంలో కలిసికట్టుగా



ఉండి మెదక్ జిల్లా అధ్యక్షున్ని మరియు మండల అధ్యక్షులను ఎన్నుకోవాలని కుమ్మరి కులస్తుల కోరుతున్నారు,తూప్రాన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు వెల్లమాంబ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి నిర్వహించారు ,ఈ కార్యక్రమంలో జయ రాములు, కృష్ణ, మహేష్, రామస్వామి, సాయిరాం, సత్యనారాయణ, అశోక్, ప్రహ్లాద్, కుమార్, కుమ్మరి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, తూప్రాన్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ మరియు తాజా మాజీ కౌన్సిలర్ చెలిమెల ప్రియాంక, రఘుపతి మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి కి మాతృవియోగం సత్తవ్వ మృతి పట్ల సీపీఐ నివాళులు కొమ్మూరిని పరామర్శించిన కామ్రేడ్స్



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తల్లి సత్తవ్వ (85) అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న చేర్యాల నియోజకవర్గ సీపీఐ నాయకులు గురువారం నర్సాయపల్లి గ్రామంలోని స్వగృహంలో పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతి బాధాకరమని పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మద్దూరు, ధూల్మిట్ట మండల కార్యదర్శులు జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, మండల నాయకులు బండారి సిద్దులు, నంగి కనకయ్య, గోమారం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు. మృతురాలికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## మత్తడి స్థలం పరిరక్షణ కోసం పోరాడిన నాయకులపై అక్రమ కేసులు

### చేర్యాల మున్సిపల్ కోర్టుకు హాజరైన నాయకులు



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలం పరిరక్షణ కోసం జరిగిన పోరాటంలో అఖిలపక్ష నాయకులపై పెట్టిన అక్రమ కేసులకు గురువారం చేర్యాల మున్సిఫ్ కోర్టులో మెజిస్ట్రేట్ ముందు అఖిలపక్షం జేఏసీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలం, పశువుల సంతను కబ్జా చేసి బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించి అక్రమించడంతో ముత్తడి స్థల పరిరక్షణ కోసం చేర్యాల అఖిలపక్ష నాయకులు పోరాడి ఫెన్సింగ్ ను తొలగించి స్థలాన్ని కబ్జా నుంచి కాపాడిన చేర్యాల ప్రాంత ఉద్యమకారులపై అక్రమంగా కేసులు నమోదు చేశారు. ఉద్యమకారులపై పెట్టిన కేసులకు కాంగ్రెస్ నేత మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, అందె అశోక్, ఒగ్గు రాజు, బోయిని మల్లేశం, బుట్టి నర్సింహులు హాజరయ్యారు.

## హోలీ పండుగ ను ప్రశాంతంగా

### జరుపుకోవాలి ఎస్సై నారాయణ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని రాయికోడ్ ఎస్సై నారాయణ తెలిపారు పండగ రోజు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేసుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోలీ పేరుతో రోడ్ల మీదకు వచ్చి వాహనాల దారులకు రాకపోకలకు ఎలాంటి అటంకం కలిగించవద్దని సూచించారు మద్యం సేవించి వాహనాలపై రోడ్డుపైకి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పండగ పూట ఎవరికి ఎవరు అటంకం కలిగించవద్దని రాయికోడ్ ఎస్సై నారాయణ తెలిపారు.

# మార్చి 19లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో

## సమావేశాలను పూర్తి చేయాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**( మొదటి పేజి తరువాయి )** ఈ నేపథ్యంలో లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిలి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకోసారి పకడ్బందీగా నవీకరించాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఓటరు జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణను పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను తప్పనిసరిగా తీసుకోవాలని, అందుకు గాను ప్రత్యేక రిజిస్టర్ లలో నమోదు చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలకు సంబంధించిన వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని సూచించారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్ ల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలను నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ల నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ల వివరాల తొలగింపు, ఫార్మ్ 6, 7, 8 లలో వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎన్నికల సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడండి

● అప్పులు చేసి చికిత్సపొందుతున్నారు ● డిప్యూటీ సియంతో టీయూడబ్ల్యూజేలిరాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

: సానుకూలంగా స్పందించిన భట్టి



గజ్వేల్ మేజర్ న్యూస్ : గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో, అప్పులు చేసి చికిత్స పొందే పరిస్థితి నెలకొందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక ఇప్పటికే పలువురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం వాపోయింది. గురువారం నాడు అసెంబ్లీ లాబిలో ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం కలిసి జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళింది.

గత ప్రభుత్వం 2015లో ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు అందించిన హెల్త్ కార్డులు కొంతకాలం ఎంతో ప్రయోజనం చేకూర్చాయని, గడిచిన ఐదేళ్లుగా ఆసుపత్రుల్లో అవి చెల్లకపోవడంతో, అనారోగ్యలకు గురవుతున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పడరాని తిప్పలు పడుతున్నట్లు విరాహత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలుచేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో సంతోషపడ్డారని ఆయన గుర్తుచేసారు. అయితే ఇంకా అది అమలుకాక పోవడంతో జర్నలిస్టులు నిరాశ చెందుతున్నట్లు ఆయన తెలిపారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని అమలు పరిచి, జర్నలిస్టుల అకాల మరణాలను ఆపేందుకు చర్యలు చేపట్టాలని విరాహత్ అలీ కోరారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులు తమ విధులను సజావుగా నిర్వహించేందుకు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి వారికి రక్షణ కల్పించేందుకు, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవోలు తెచ్చి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, రాష్ట్ర విభజన తర్వాత ఆ కమిటీలు నిర్వీర్యమై పోయినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేజ్ బోర్డు సిఫార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వేల్ఫేర్ ఫండ్ కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతో పాటు ఇతర కమిటీలను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందించారు. టీయూడబ్ల్యూజే వినతిపై డిప్యూటీ సియం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. యూనియన్ ప్రతినిధి బృందంతో త్వరలో సమావేశమై సమస్యలపై కులంకుశంగా చర్చిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. డిప్యూటీ సియంను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు, జర్నలిస్ట్స్ హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జువైనల్ జస్టిస్ చట్టం మరియు పోక్సో చట్టలపైనా శిక్షణ

● బాలలను కార్మికులుగా మార్చరాదు ● నేటి బాలలే రేపటి పౌరులని ● సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే వాళ్లు పిల్లలు

: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర




**( మొదటి పేజి తరువాయి )** ఈ శిక్షణ కార్యక్రమము లో పోలీస్ విభాగానికి మరియు పిల్లల సంరక్షణ విభాగానికి బాలల హక్కుల మీద ఉన్న చట్టాలపై పూర్తి అవహగాహన కల్పిస్తూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని తెలిపారు .ఈ శిక్షణ కార్యక్రమము లో మొదటి అదనపు జిల్లా జడ్జి కే జయంతి మాట్లాడుతూ పోక్సో చట్టలపైనా పూర్తి అవహగాహన కల్పిస్తూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ శిక్షణ శిబిరం లో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి రమేష్ మాట్లాడుతూ బాల్య వివాహ చట్టాల మీద పూర్తి అవహగాహన కల్పిస్తూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమము లో ఈ క్రింది వారు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.జి భవాని చంద్ర ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సంగారెడ్డి జయంతి ,జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి సంగారెడ్డి జి సునీత రవీంద్ర రెడ్డి ,జిల్లా మూడో అదనపు సెషన్స్ జడ్జి సంగారెడ్డి. డా.పి.పి.కృష్ణార్జున్ , రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, సంగారెడ్డి రాధాకృష్ణ చౌహన్ ,ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి సంగారెడ్డి బి రమేష్ ,జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి .ఆర్. అనిత ,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డి .ఆర్. అనిత ,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డిపారితోష్ పంకజ్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సంగారెడ్డి లలిత కుమారి జిల్లా సంక్షేమ అధికారి సంగారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ,సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోర్ట్ సిబ్బంది, అడ్వకేట్లు, పోలీసులు అధికారులు పారా లీగల్ వాలంటీర్బీ సోషల్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలకు సమర్థవంతంగా ఎదుర్కోవాలి

## : కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశాలు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలో .ప్రకృతి వైపరీత్యాలకు సమర్థవంతంగా ఎదుర్కొనడానికి వివిధ శాఖల సమన్వయంతో శిక్షణకొరకు రిసోర్స్ పర్సన్స్ వాలంటీర్లను గుర్తించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయ కలెక్టర్ ఛాంబర్ లో ఆపదమిత్ర పథకం అమలుపై వివిధ శాఖల ద్వారా వాలంటీర్లు, రిసోర్స్ పర్సన్స్ గుర్తింపు పై, జిల్లా యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో డి ఆర్ డి ఓ, మెప్మా, హెల్త్, రెవిన్యూ, ఫైర్, మత్స్య శాఖ, ఇండస్ట్రీస్, అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం విపత్తు ప్రమాద తగ్గింపు విపత్తు నిర్వహణ వ్యవస్థ'పై దృష్టి పెట్టడం, విద్యా సామర్థ్యాన్ని బలోపేతం చేయడం , సాంకేతిక పురోగతిని ఉపయోగించడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని విపత్తులను మరింత ఆచరణాత్మక రీతిలో ఎదుర్కొనటానికి.ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే అన్ని జిల్లాలను కవర్ చేస్తూ దీనిని ముందుకు తీసుకు వచ్చిందని చెప్పారు, జిల్లాలోని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగి ఆసక్తి గల యువతీయువకులు, %చీజజ, చీూ% విద్యార్థులు, ఎక్స్ సర్వీస్ మెన్ , సివిల్ డిఫెన్సు ఉద్యోగులు, మహిళా సంఘాల వారు రిసోర్స్ పర్సన్స్, వాలంటీర్లను.జిల్లా నుండి 200 మంది యువ, ఉత్సాహభరితమైన మరియు శక్తివంతమైన వాలంటీర్లను ఎంపిక చేయాలన్నారు .ఈ శిక్షణ రెండు బ్యాచ్ లుగా ఏర్పాటు చేసి మెదక్ టీఎన్జీవోస్ భవనం, మహిళా డిగ్రీ కళాశాల మెదక్ లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు, శిక్షణ సమయంలో వాలంటీర్లకు ఉచితంగా బోజన సదుపాయం, వసతి సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ శిక్షణలో భాగంగా ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు అనగా వరదలు, భూకంపాలు, సునామీలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదురుకోవాలి మరియు వాటి నుండి ప్రజల ప్రాణాలను మరియు వారి యొక్క ఆస్తులను ఎలా కాపాడాలి అనే వాటి పైన శిక్షణను ఇవ్వడం మరియు ప్రభుత్వ శాఖల విధుల పైన కూడా అవగాహన కల్పించడం జరుగుతుంది. తెలిపారు.

ఆపదమిత్ర పథకం ఈనెల 20 నుండి ప్రారంభమై 31 వరకు 12 రోజులు ప్రతిరోజు పక్కా ప్రణాళికతో అమలు చేస్తున్నట్టు చెప్పారు.. ఉదయం 10:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు స్థానిక అగ్నిమాపక కేంద్రాలు వారి అధికార పరిధిలోని సాధారణ అత్యవసర పరిస్థితులలో సమన్వయం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ ఇందిరా, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, మత్స్య శాఖ అగ్నిమాపక, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.